కర్నూలు | నంద్యాల
వార్త
22 మార్చి 2023 బుధవారం పేజీలు 4

# విధులలో అలసత్వం వద్దు : ఎస్పి రఘువీర్‌రెడ్డి



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి21, ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో జరుగుతున్న ఉగాది మహోత్స వాలలో విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది విధులలో అలసత్వం వద్ద అని నంద్యాల జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి అన్నారు. కాగా క్షేత్రస్థాయిలో కలియతిరిగి భద్రతపరమైన అంశాలపై అదికారులకు తగు సూచనలు చేసారు. శ్రీశైలంకు వచ్చే భక్తుల క్షేమము లక్ష్యంగా పెట్టుకోని బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో నరంతరం గస్తి తిరిగేందుకు మరియు ట్రాపిక్ అంతరాయం కలుగకుండా చూసేందుకు 10మంది బ్లూకోట్స్‌ను ఏర్పాటు చేసామని తెలిపారు. ఒక్కోక్క బ్లూ కోర్స్ కు ఇద్దరు సిబ్బంది చోప్పున రెండు షిప్టులుగా (సెక్షన్) విభజించి 40మంది సిబ్బందిని నియమించామన్నారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా రోడ్లపై ఉన్న వాహనాలను తోలగించి వాహానాలకు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ట్రాపిక్ సెక్టార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పితో పాటు అడిషనల్ ఎస్పి ఆర్. రమణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ దస్తగిరిబాబు, శ్రీశైలం సిఐ దివాకర్‌రెడ్డి, శ్రీశైలం ఎస్.ఐ లక్ష్మన్‌రావు పాల్గోన్నారు.

## పచ్చడిలోని షడ్రుచులు :

బెల్లం-తీపి : ఆనందానికి గుర్తు..
వేపపువ్వు-చేదు : జీవితంలో బాధ కలిగించే అనుభవాలకు గుర్తు..
ఉప్పు : జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం..
పచ్చిమామిడి ముక్కలు-వగరు : కొత్త సవాళ్లు..
కారం : సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు..
చింతపండు-పులుపు : నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు గుర్తు..



"హొయలొలికించే
చిగురుటాకులు..
కొత్త ఆశల లేలేత మొగ్గలు..
కమ్మని తావిని వెదజల్లే తొలి పూతలు
తనువుకి హాయినిచ్చే చిరుగాలులు..
మనసుకు ఆహ్లాదాన్నిచ్చే కోయిలపాట..
ఇవన్నీ ఒకేసారి వస్తే..
దానిపేరే వసంతం..
ఇదే శుభారంభ ఉగాది..!

"ముంగిట్లో అందంగా తీర్చిదిద్దిన రంగవల్లులు..ఉదయాన్నే చిన్నారులకు నలుగుపెట్టి అమ్మ చేయించే తలంటు స్నానాలు.. షడ్రుచుల సమ్మేళనంతో ప్రపంచంలో తెలుగు వారికే సొంత మనిపించేలా తయారు చేసే పచ్చడి.. పంచాంగ పఠనం, ప్రకృతి రమణీయతను పద్య, గద్య కవితల ద్వారా హృద్యంగా వర్ణించే కవి సమ్మేళనాలు అన్నీ అచ్చ తెలుగు పండుగ సొంతం.. అదే ఉగాది పర్వదినం.. ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల పాడ్యమిని ఉగాది పండుగగా యావత్ తెలుగు వారు అంటే తెలుగు ఇరు రాష్ట్రాలు జరుపుకోవటం ఆనవాయితీ. బుధవారం నుండి శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ప్రారంభమవుతుంది"..

తెలుగు వారి తొలి పండుగ ఉగాది. ఈ పండుగకు ఎంతో ప్రాశ్యస్త్యం ఉంది. 'ఉగస్య ఆది: ఉగాది' అని శాస్త్రం చెబుతుంది. యుగం ప్రారంభమైన మొదటిరోజు కనుక ఈ రోజును ఉగాది అని పేర్కొనటం జరిగింది. యుగం అంటే రెండు లేక జంట అని అర్థం. ఉత్తరాయనం, దక్షిణాయనం అనే రెండు ఆయనాలతో కూడిన సంవత్సరానికి ప్రారంభం కనుక దీన్ని యుగాది అని పిలుస్తారని వేద పండితులు చెబుతున్నారు. వేదాలను హరించిన సోమకుడనే రాక్షసుడిని మత్స్యావతారంలో శ్రీమహా విష్ణువు వధించి నాలుగు వేదాలను బ్రహ్మదేవునికి అప్పగించిన శుభదినం ఉగాది అని పురాణ ప్రతీతి. ఆ రోజునే అంటే చైత్ర శుక్ల పాడ్యమి నాడే బ్రహ్మ సృష్టిని ప్రారంభించాడని చెబుతారు. అదే విధంగా మహావీరుడైన శాలివాహన చక్రవర్తి చైత్ర శుద్ధ పాడ్యమి నాడే పట్టాభిషక్తుడైనాడని, అప్పటి నుంచే ప్రస్తుతమున్న శాలివాహన శకం ప్రారంభమయిందని చారిత్రక వృత్తాంతం..

• వివరాలు 2లో

# తెలుగువాకిట.. ఉగాది ముచ్చట..!

• తెలుగు వారి తొలి పండుగ.. ఉగాది.. • తెలుగు ముంగిట వసంతం.. ఇంటిల్లిపాటి సంతసం..

కోసిగి, ప్రభాతవార్త :

## ఉగాది శుభాకాంక్షలు

### : శ్రీ శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, జిల్లా కలెక్టర్

**కర్నూలు, మార్చి 21, ప్రభాతవార్త :**

తెలుగు సంవత్సరాది శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది మీ కుటుంబాల్లో అందరికీ పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని, పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని ఆకాంక్షిస్తూ... రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో.. ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు.

## ఇంటర్‌లో 8 మంది డీబార్ - 1195 మంది గైర్హాజరు

**నంద్యాల విద్య, మార్చి 21, ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ థియరి పరీక్షలు రెండవ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం మూడవ సెట్ నంబరును పరీక్షకు కేటాయించారు. ఇందులో పరీక్ష రాసిన వారిలో 8 మంది విద్యార్థులు మాస్‌కాఫీయింగ్ పాల్పడుతూ డీబార్ కాగ 1195 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఐఒ గురువయ్యశెట్టి తెలిపారు. జిల్లాలోని 124 పరీక్ష కేంద్రాల్లో జనరల్ ఒకేషనల్ విద్యార్థులు 34,674 మంది విద్యార్థులు పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా ఇందులో 33,479 మంది పరీక్షకు హాజరయ్యారు. 8 మంది విద్యార్థులు మాల్‌ప్రాక్టిస్‌కు చెందిన వారిలో అధోనికి చెందిన సాయిజూనియర్ కళాశాలలో ఒకరు, గవర్నమెంటు బాలికల జూనియర్ కళాశాలల్లో 5 మంది, నారాయణ జూనియర్ కళాశాల ఎమ్మిగనూరులో ఒకరు, ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకరు మాస్ కాపీయింగ్‌కు పాల్పడడంతో డీబార్ చేశారు. పరీక్ష కేంద్రాలను ఆర్ఐఒ 4, డివిఇఒలు 12, హెచ్‌పిసి1, డిఇసి 6, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు 31, సిట్టింగ్‌స్క్వాడ్ 12, కస్టోడియన్ అధికారులు 29 కేంద్రాలను అకస్మికంగా తనిఖీలుచేశారు. ఈతనిఖీల మూలంగా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. నంద్యాల జిల్లాలో 12,988 విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 12,432 మంది పరీక్షలకు హాజరయ్యారని, ఎలాంటి మాల్‌ప్రాక్టిస్‌కేసులు లేవని పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని డివిఇఒ సునీత తెలిపారు.

## నందివాహనంపై ఊరేగిన.. ఉత్సవమూర్తులు

: మహాసరస్వతి అలంకారంలో శ్రీభ్రమరాంబాదేవి
: కమనీయం మల్లన్న ప్రభోత్సవం
: కన్నడిగుల అగ్నిగుండ ప్రవేశం, వీరచారా విన్యాసాలు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి21, ప్రభాతవార్త :**

శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్సవముల సందర్భంగా మూడవరోజైన మంగళవారంనాడు శ్రీస్వామి అమ్మ వార్లకు ప్రత్యేకపూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత ఉదయం గం.8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్రహోమం నిర్వహించ బడ్డాయి. అదే విధంగా ఉదయం 9.00గంటల నుండి అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయం కాల పూజలు, జపానుష్టానములు జరిపించబడ్డాయి.

**కమనీయం మల్లన్న ప్రభోత్సవం:**

ఉగాదిమహోత్సవాలలో భాగంగా సాయంకాలం గం.5.30లకు శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించడం జరిగింది. రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు బంతి, చేమంతి, గులాబి, సుగంధాలు, కనకాంబరాలు మొదలైన 11 రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరిగింది. ప్రభోత్సవంలో కన్నడ భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గోని నీరాజనాలు అర్పించారు.

**నందివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:**

ఈ ఉత్సవాలలో బాగంగానే ఈ సాయంకాలం స్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను నందివాహనసేవపై వేంచేబు చేయించి విశేషంగా అలంకారంమండపంలో పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడింది. నందివాహనాధీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శిచడం వలన చేపట్టిన పనులలో విజయం లబిస్తుందని, భోగభాగ్యాలు కలుగుతాయని చెప్పబడుతోంది.



## ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పర్వదినం "ఉగాది" పండుగ

### - జిల్లా కలెక్టరు, మంత్రులు



**నంద్యాల, మార్చి 21, ప్రభాతవార్త:**

శ్రీశోభకృత్ నామ సంవత్సరం ఉగాది పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు అనేవిధాలైన శోభలు, శుభాలు కలగాలని జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష, జిల్లా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జేసి టి నిశాంతి, డిఆర్వో పుల్లయ్య, డిపిఆర్ఓ మల్లిఖార్జున ఇతర ప్రజాప్రతినిధులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పర్వదినం ఉగాది పండుగ అని జీవన గమనంలో కష్టసుఖాలు సహజమే అనే సత్యాన్ని, ఆరు రుచులు మేళవించిన ఉగాది పచ్చడి తెలియజేస్తుందన్నారు. ప్రతిఒక్కరు సాంప్రదాయాలను గౌరవిస్తు ఉగాది పచ్చడిని ప్రసాదంగా స్వీకరించి ఆయురాగ్యాలతో వర్ధిల్లాలని వారు అకాంక్షించారు. పల్లె సీమలు, పశుసంపద, వ్యవసాయ, ఉద్యానపంటలతో సుభిక్షంగా కలకలలాడాలని ఆనందంగా పండుగ చేసుకోవాలని సూచించారు. సనాతన సాంప్రదాయాలను గుర్తుకు తేస్తు ఇంటిల్లిపాది బంధుమిత్రులతో భూత భవిష్యత్తు వర్ధమానాలను, పంచభూతాలను మననం చేసుకునే పండుగ ఉగాది అన్నారు. శోభకృత్ నామ సంవత్సరంలో అన్ని విధాల కరుణించి జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి సిరుల పంటలు పండాలన్నారు. ప్రజలంతా అయురాగ్యోలతో వర్ధిల్లాలని అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని వారు అభిలసించారు. డిపిఆర్ఓ మల్లిఖార్జునతో పాటు పలువురు సిబ్బంది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి పాదాలు.. తాకనున్న సూర్యకిరణాలు

**మిడుతూరు, మార్చి21, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి పాదాలను నేడు సూర్యకిరణాలు తాకనున్నాయి. నూతన సంవత్సరాది ఉగాది పండగ పర్వదిదాన ప్రతి యేడాది సాయం సంధ్య వేళ సూర్యుడు అస్తమిస్తున్న సమయంలో లేత కిరణాలు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి పాదాలను తాకుతాయి. ప్రతి యేడాది భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ అద్భుత దృశ్యం కసం కనులారా వీక్షించేందుకు దేవాలయానికి చేరుకుంటారు. ఎనిమిదవ తిరుమలగా పిలవడుతున్న ఈ దేవాలయానికి ఎంతో ఘన చరిత్ర ఉంది. పాండవ మధ్యముడు అర్జునుని ముని మనవడైన జనమేజయ మహారాజు కాలం నుంచి ఈ దేవాలయ చరిత్ర ఆరంభమైందని చరిత్ర తెలుపుతుంది. ఏదేమైనా దేవాలయానికి గాలిగోపుర నిర్మాణం కొరతగా ఉండేది. ఎట్టకేలకు ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న దేవాలయానికి గాలిగోపురం నిర్మాణం ప్రజలు, గ్రామపెద్దల కలయికతో మొదలయ్యింది. ప్రస్తుతం గాలిగోపురం నిర్మాణం దశలో ఉంది. ఆ నిర్మాణణ పూర్తి అయితే మిడుతూరు వాసుల కల నెరవేరినట్లే.












# తెలుగు వాకిట.. ఉగాది ముచ్చట..

**తరువాయి..**

**తెలుగు సంవత్సరాది ప్రారంభం:**

ఉగాది రోజు నుంచే తెలుగు వారికి నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. కనుక ఇదే తెలుగు వారికి తొలి పండుగ. ఈ ఏడాది శ్రీ శోభకృత్ నామ సంవత్సరం.. ప్రతి పల్లెలోనూ ఈ రోజున ఇంటిని రకరకాల ముగ్గులతో తీర్చిదిద్ది, పశువులను శుభ్రం చేసి వాటికి పసుపు, కుంకుమలతో అలంకరించటం పరిపాటి. ఇక ఈ ఉగాది రోజున ప్రత్యేకంగా తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు వంటి ఆరు రుచుల సమ్మేళంగా వేపపూత, బెల్లం, చెరకు, మామిడి ముక్కలు, అరటిపళ్ల మున్నగు వాటితో చేసే ఉగాది పచ్చడిని మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సూచిస్తూ వాటిని సంయమనంతో ఎదుర్కోవాలనే సందేశాన్ని మనకు అందిస్తుంది. ఇక ఉగాది పండుగ రోజున విశేషంగా చెప్పుకోదగిన కార్యక్రమం 'పంచాంగ శ్రవణం' తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం, అనే ఐదు అంగాలతో కూడినది కావటంతో దీనిని పంచాంగం అని పిలుస్తారు. సంవత్సరంలో వివిధ రాశుల వారికి సంబందించిన మంచి, చెడులు, ఆదాయ ఫలాలు, స్థూలంగా ఈ సంవత్సరంలో జీవితంలో సంభవించే మార్పులు, ప్రకృతి పరంగా పంటల దిగుబడి, వర్షాల ప్రభావం మున్నగు ఎన్నో విశేషాలను పంచాంగకర్తలు రచించిన దాన్ని ప్రజలకు పండితులు ఈ పంచాంగ శ్రవణంలో చదివి వినిపిస్తారు. ఈ సందర్భంగా కొన్ని చోట్ల పంచాంగ పుస్తకాలను సైతం పంపిణీ చేస్తారు..

**ప్రకృతిలో మార్పులకు శ్రీకారం:**

ఉగాది పండుగ అటు ప్రకృతి పరంగానూ ఎంతో విశేషమైనది, ఇప్పటి వరకు ఆకులు రాలి మోడువారిన చెట్లు ఈ రోజు నుంచి చిగురు తొడిగి ప్రకృతి పచ్చదనాన్ని అలముకుంటుంది. ఈ చైత్ర శుద్ధ పాడ్యమి నుంచే వసంత రుతువు ప్రారంభమవుతుంది. ఈ వసంత కాలంలోనే చిగురించిన చెట్లపై నుంచి కోయిల గానానికి మంత్ర ముగ్ధులు కానివారెవ్వరుంటారు. ఎన్నో విధాలుగా ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఉగాది పండుగను వేడుకగా జరుపుకోవడానికి నేడు ప్రజలు సంసిద్ధమయ్యారు..

**ఉగాది పచ్చడి ప్రాముఖ్యత:**

ఉగాది రోజున అతి ముఖ్యమైన వంటకం అంటే ఉగాది పచ్చడి.. దీనిని షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేస్తారు.. ఈ షడ్రుచులను మన జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది.. జీవితంలో జరిగే అన్ని రకాల భావనలను ఈ పచ్చడిలో ఇమిడి ఉంటాయి.. ఇందులో వాడే ఒక్కో పదార్థం ఒక్కో భావానికి ప్రతీకలుగా ఉంటాయి..

## "ఉగాది సందడి .."

**కొలిమిగుండ్ల, మార్చి 21, ప్రభాతవార్త :** తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతికరమైన, ప్రాధాన్యత కలిగిన ఉగాది పర్వదిన సందడి మంగళవారం సర్వత్రా నెలకొంది. పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా ఉగాది పర్వదినానికి కావాల్సిన సామాగ్రి, నూతన దుస్తుల కొనుగోళ్లు వంటి పనులతో అన్ని వర్గాల ప్రజలు బీజీగా మారారు. ముఖ్యంగా నూతన దుస్తుల కొనుగోళ్లపై ప్రజలు ఎక్కువగా అసక్తి చూపడంతో బట్టల దుకాణాలు కొనుగోళు దారులతో కిక్కిరిసిపోయాయి. పండుగకువాల్సిన మామి డాకులు, పూలు, టెంకాయల వ్యాపారాలు కూడా అధికంగా అమ్ముడయ్యాయి. ఉన్నం తలో ఉగాది పర్వదిన వేడుకలను జరుపుకోవడానికి పత్యేక అసక్తి కనబరిచారు.

## విద్యార్థులకు గోరు ముద్దలో రాగిజావా

**కొత్తపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో జగనన్న గోరుముద్దలో బాగంగా నూతనంగా విద్యార్థులకు పోషకాహారం అంధించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాగిజావాను సర్పంచ్ షేక్‌నాజియా ప్రారంభించారు. సంధర్భంగా ఆమె మాట్లాడుతు జగనన్న గోరుముద్దలో ఇప్పటికే అనేక రకాలను ప్రభుత్వం ఇస్తున్నదని ఇంకా విద్యార్థులు అందరు అరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రాగిజావా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి ఉన్నతస్థాయిలో ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనువాసులు, విద్యా కమిట చైర్మన్ సుగురి జ్యోతి, ఉపాధ్యాయులు మౌలాలి, నాగభూషణం, రవిబాబు వైకాపా నాయకులు రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాగిజావ..పిల్లల ఆరోగ్యానికి దోవ..

**-పలు పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ..**

**కోసిగి, మార్చి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టిన రాగిజావను అందరు విద్యార్థులు తీసుకునే విధంగా వారిని చైతన్యవంతం చేయాలని ఎంపీపీ లవకుశ ఈరన్న అన్నారు.. మంగళవారం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను అందించే కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న పాల్గొని విద్యార్థులకు రాగిజావను అందించారు.. ఈ సందర్భంగా ఎంపీపీ లవకుశ ఈరన్న మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున రాగిజావతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు.. ప్రస్తుతం పాఠశాలల్లో ఇస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా కొత్తగా రాగిజావను చేర్చడం ఎంతో సంతోషకరమన్నారు.. రాగిజావ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, దాని వల్ల కలిగే ప్రయోజనాలను పాఠశాలల్లో బాల, బాలికలకు వివరించి వారు తప్పని సరిగా తాగే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సాహించాలని సూచించారు.. రాగిజావ తాగడానికి అవసరమైన గ్లాసులు ప్రస్తుతానికి విద్యార్థులు ఇంటి నుండే తెచ్చుకోవాలని తెలిపారు.. త్వరలో ప్రభుత్వమే గ్లాసులను అందించవచ్చాన్నారు.. అప్పటివరకు ఎవరికి వారే సొంత గ్లాసులు తెచ్చుకోవాలన్నారు..ప్రభుత్వం విద్యార్థులకు బలవర్థకమైన ఆహారాన్ని అందించడం ద్వారా వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాడానికి చర్యలు చేపట్టిందని, ఈ పథకం జయప్రదం చేయడానికి అందరు తమ వంతు కృషి చేయాలన్నారు..

**బాలుర ఉన్నత పాఠశాలలో:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందించడం జరిగిందని పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఈరన్న, మాజీ జెడ్‌పిటీసీ మంగమ్మలు అన్నారు.. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఇంచార్జీ హెచ్ఎం పుల్లారెడ్డి, పీడీ ఖలీల్ అహ్మద్, రామాంజులు, గోట్ల చంద్రశేఖర్, వైస్ చైర్మన్ వేమారెడ్డిలు రాగిజావను విద్యార్థులకు అందించారు.. వారంలో మూడురోజుల పాటు ఈ రాగిజావను అందించడం జరుగుతుందని, ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో ఈ రాగిజావను విద్యార్థులకు అందిస్తున్నట్లు వారు తెలిపారు..

## విద్యార్థులకు రాగి జావా పంపిణీ

**దేవనకొండ, మార్చి 21, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో మరో పోషకాహారం రాగిజావను దేవనకొండ జడ్‌పి హైస్కూల్, మెయిన్ పాఠశాల విద్యార్థులకు జడ్‌పిటిసి కిట్టు, వైసిపి యువ నాయ కులు, డివిఎంసి మెంబర్ కె శాంతికుమార్, మండల పరిధిలోని జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జునలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి జగనన్న గోరుముద్ద పేరుతో నాణ్యమైన ఆహారం, పోషకాహారం, నాడు-నేడు, విద్య కోసం వేల కోట్లు ఖర్చు చేస్తూ ముఖ్యమంత్రి జగన్ కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా తయారు చేస్తున్నారని కావున ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలన్నారు. వారంలో మూడురోజులు రాగి జావా ఇవ్వడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు సర్పంచ్ అరుణ్‌కుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ చిన్న వెంకప్పలు రాగిజావను పంపిణీ చేశారు. హెచ్ఎంలు సుభాషిణి, ఎస్ఎండి భాష, అంగన్‌వాడి సూపర్‌వైజర్, సుమిత్రమ్మ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రంజిత్, వైసిపి నాయకులు చిట్టెం చిన్నయ్య, మద్దిలేటి, నరసప్ప, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దలో నాణ్యత పాటించాలి

**ఆలూరు, మార్చి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంఈఓ కోమలాదేవి అన్నారు. మంగళవారం ఆలూరు ప్రభుత్వ బాలుర పాఠశాల-2లో రాగిజావను విద్యార్థులకు అందచేశారు. విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందిం చేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి 3సార్లు రాగిజావను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు కూడా రాగిజావను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదవాలని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ సాధించేంతవరకు పోరాడుతాం

**ఆస్పరి, మార్చి 21, ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణ సాధించేవరకు పోరాటాలు చేద్దామని ఎమ్మార్పీఎస్ నాయకులు సంజప్ప పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ చేపట్టిన చలో హైదరాబాద్, విజయవాడ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మల్లికార్జున, మునిస్వామి, గోపాల్, శివ, శ్రీరాములు, ఈరన్న, బొజ్జప్ప, మల్లేష్, మహానంది, మహేష్, ఉరుకుంద, కుమార్ తదితరులున్నారు.

## పాఠశాల విద్యార్థులకు రాగిజావా పంపిణీ

**హొళగుంద, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేసినట్లు వైసిపి యువ నాయకుడు ఎస్‌కె గిరి, నాయకులు మేలిగిరిలు తెలిపారు. మంగళవారం హొళగుంద ప్రభుత్వ పాఠశాలతో పాటు మండలంలోని ఎల్లార్తి, వందవాగిలి, నెరణికి, పెద్దహ్యాట, చిన్నహ్యాట తదితర గ్రామాల్లో జగనన్న గోరుముద్ద పథకం కింద ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు రాగిజావను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 38లక్షల మంది విద్యార్థుల నాణ్యమైన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. రాగిజావ అందించడం ద్వారా విద్యార్థుల్లో ఐరన్, కాల్షియం లోపం రాకుండ ముందుగానే నివారించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థులకు మంచి చేసేందుకు ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది చిన్నారులకు రుచికరంగా వండిపెడుతున్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి 3సార్లు రాగిజావను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కూడా రాగిజావను తీసుకుని మంచిగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని, విద్యార్థులకు ట్యాబ్‌లు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయమ్మ, పాఠశాల చైర్మన్ లక్ష్మి, టీచర్లు సుచరిత, సునీత, వందవాగిలి పాఠశాల హెచ్ఎం ముత్తన్న, పాఠశాల చైర్మన్ బీరలింగ, ఎంపిటిసి లక్ష్మీకాంత్‌రెడ్డి, వైసిపి నాయకులు కిష్టప్ప, బంగారి, యువ నాయకులు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**తుగ్గలి, మార్చి 21, ప్రభాతవార్త :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని కడమకుంట్ల సర్పంచ్ సయ్యద్ మస్తాన్‌బీ అన్నారు. మండల పరిదిలోని కడమకుంట్ల గ్రామంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఉగాది ఉత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి పురుషుల హోమి టీం కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా ఆ గ్రామసర్పంచ్ సయ్యద్ మస్తాన్‌బీ, ఎంపిటిసి ఆదిలక్ష్మి, సిపిఐ సీనియర్ నాయకులు నబీరసూల్, సిపిఐ మండల అధ్యక్షుడు సుల్తాన్, నాయకులు రొల్లపాడు వెంకటేష్, సర్పంచ్ భర్త బొజ్జలు, ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షుడు మస్తాన్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అంతకుముందు ఈ పోటీలను సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం మొదటి కబడ్డీ పోటీల్లో ఆర్గనైజర్లు వార్మప్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో కడమకుంట్ల-వెంగళంపల్లె జట్లు తలపడ్డాయి. ఈ సందర్భంగా వారు క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ఈ కబడ్డీ పోటీలకు జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పక్కీరప్ప, రొల్లపాడు తాండ టిడిపి నాయకులు జగదీష్‌నాయక్, చక్రాల ఎంపిటిసి రాజుతో పాటు నాయకులు, గ్రామపెద్దలు తదితరులున్నారు.

## నందివాహనంపై ఊరేగిన.. ఉత్సవమూర్తులు

**తరువాయి.. మహాసరస్వతి అలంకారంలో అమ్మవారు:** ఉత్సవాలలో భాగంగా మంగళవారంనాడు శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి మహాసరస్వతి స్వరూపంలో అలంకరించడం జరిగింది. చతుర్భుజాలు కలిగి ఉండి వీణ, అక్షమాల పుస్తకాన్ని ధరించిన ఈ దేవిని దర్శించడం వలన విద్యాప్రాప్తితో పాటు అభీష్టాలు సిద్దిస్తాయని చెప్పబడుతోంది. గ్రామోత్సవంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటివేషాల ప్రదర్శన, కేరళ కథాకేళి, తప్పేటచిందు, కర్ణాటక జాంజ్, కన్నడ జానపదడోలు, నందికోలుసేవ, మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

కన్నడిగుల విరాచార విన్యాసాలు:-రాత్రి గం.10.00లకు శివదీక్షా శిబిరాల వద్ద కన్నడ భక్తులచే అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీరాచార సంప్రదాయాన్ని అనుసరించి జరిపే ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అగ్నిగుండ ప్రవేశానికి ముందు వీరాచార విన్యాసాలు జరిగాయి. కర్ణాటక చెందిన వీరశైవ భక్తులు వీరభద్రవచనాలను పఠిస్తూ ప్రత్యేక వేషధారణలతో, వివిధ వాయిద్యాల నడుమ విన్యాసాలు చేసారు. వీరిని పురవంతులు అని పిలుస్తారు.

## విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయం

**నంద్యాల హాస్పటల్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా రాగిజావను నూతనంగా అందుబాటులోకి తెచ్చింది. ఇందులో స్టార్ సొసైటి అధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలకార్మిక పాఠశాలలో విద్యార్థులకు రాగిజావను వార్డు ఇంచార్జీ టివి రమణ, ఉశేని అధ్వర్యంలో పంపిణి చేశారు. సచివాలయ ఇంచార్జీ భాస్కర్ ఎన్‌సిఎల్‌పి పాఠశాల ఇంచార్జీ లక్ష్మీదేవి, సిబ్బంది నాగమణిలు పాల్గొన్నారు. వీరందరు విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన రాగిజావను అందించి వీరు సేవించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయం నుంచి ప్రారంభించిన ఈ పథకం చిన్నపిల్లలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంతో లాభదాయకంగ ఉంటుందని ఈపథకం వల్ల విద్యార్థుల్లో నూతనోత్సహ శక్తిరావడంతో పాటు చదువుపై ఏకాగ్రత కలిగి ఉంటారని తెలిపారు. నిర్వాహకురాలు లక్ష్మీదేవి, సుబ్బరాయుడు, విద్యార్థులకు అందిస్తున్న అన్ని సౌకర్యాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. నిరుపేదలు బడిబయట ఉన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు ప్రభుత్వం నుంచి అందించే ప్రతి సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషిచేస్తామని తెలిపారు. స్టార్ సొసైటి నిర్వాహకురాలు వై రాజేశ్వరమ్మ, సుబ్బరాయుడుల పాల్గొన్నారు.

## 24న కోసిగి పంచాయితీ వేలాలు..

**కోసిగి, మార్చి 21, ప్రభాతవార్త :** మేజరు గ్రామ పంచాయితీకి ఆదాయ వనరులు, ప్రతిఫలమిచ్చు వ్యాపారములకు సంబందించి 2023-24 ఆర్థిక సంవత్సరంనకు గాను వేలాలను ఈ నెల 24వ తేది శుక్రవారం ఉదయం 11గంటలకు బహిరంగంగా మేజరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, ఇంచారీ కార్యదర్శి చంద్రశేఖర్‌లు మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ వేలాలలో పాల్గొను వారు వారపు సంత మార్కెట్‌కు(ఇందులో పశువుల సంత లేదు), బండిమెట్టకు డిపాజిట్ కింద రూ.50వేలు ప్రకారం, అలాగే ఆస్థి ధృవీకరణను రూ.2 లక్షలకు పెట్టాలన్నారు. అంతేకాక రహదారి రుసుముకు డిపాజిట్ రూ.5వేలు, దీనితో పాటు చిన్న, పెద్ద కమేలాలకు సంబందించి కూడా డిపాజిట్ రూ. 5వేలు వీటితో పాటు ఆస్థి ధృవీకరణ కింద రూ.25వేలను ఉంచాలన్నారు. అంతేకాక గ్రామ పంచాయితీ నోటిఫికేషన్‌లోని షరత్తులకు, నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవచ్చాన్నారు. ఈ వేలంలో పాటలు దక్కించుకున్న వారు పాడిన మొత్తంను ఒకే సారి పంచాయితీకి చెల్లించవలెనని, ఇతర వివరాలకు పంచాయితీ కార్యాలయపు పనివేళల్లో సంప్రదించాలని సూచించారు. కాగా గతంలో కరోనా లాక్‌డౌన్ సందర్భంగా పంచాయతీ వేలాలను ఆలస్యంగా నిర్వహించడం జరిగిందని, అయితే వీరి గడువు మార్చి 31కి అయిపోతుందని, కావున ఏప్రిల్ 1వ తేది నుండి కొత్త వేలం పాటదారులు వస్తారని తెలిపారు..

## విద్యార్థులకు రాగిజావా పంపిణీ

**గడివేముల, మార్చి21, ప్రభాతవార్త :** జగనన్న గోరుముద్దలో భాగంగా గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయురాలు దస్తగిరమ్మ సమక్షంలో మంగళవారంనాడు విద్యార్థులకు రాగిజావాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న సంస్కరణలు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకొని ప్రతిరోజు విద్యార్థులకు రాగిజావా పంపిణ చేసి వారికి పోషకాహారాన్ని అందించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. రోగనిరోధకశక్తిని పెంచేందుకు, రక్తహీనతను నివారించేందుకు ఈ జావా ఉపయోగ పడుతుందన్నారు. అలాగే గడిగరేవుల గ్రామంలో గ్రామ సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం వసుంధరదేవి, ఎంపీటీసీ జక్కుల సావిత్రి సమక్షంలో రాగిజావాను పంపిణీ చేశారు. అలాగే గని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగిజావాను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు సమక్షంలో విద్యార్థులకు రాగిజావాను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాగిజావా వేసవిలో చాలా బలాన్ని ఇస్తుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లలో రాగిజావా కూడా ఒకటని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సరప ంచ్ కత్తి తులసమ్మ పాల్గొని విద్యార్థులకు రాగిజావాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, వాటిని ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదివి జీవితంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు వెంకటరమణ, ఉపాధ్యాయులు శేషమరాజు, మహబూబ్‌సాహెబ్, రాములు, రవినాయక్, ఇమామ్‌వలీ, రవీంద్రనాయక్, వసంతనాయక్, రామాంజనేయులు, పుల్లయ్య, సుబ్బరాయుడు, సుధామాధవి, తిరుమలేశ్వరి పాల్గొన్నారు.

## నిత్యన్నదానంలో పాలుపంచుకోవడం సంతోషకరం

**వెల్దుర్తి, మార్చి21, ప్రభాతవార్త :** నిత్యన్నదానంలో పాలుపంచుకోవడం సంతోషకర విషయమని వెల్దుర్తి పట్టణానికి చెందిన రాంబసయ్య కుమారుడు బలరాంయాదవ్, పామయ్యయాదవ్‌లు అన్నారు. స్థానిక జర్నలిస్టు కాలనీలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరసద్గురుసాయినాథఅయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్యన్నదానం కార్యక్రమానికి వారు సహకారం అందించారు. అదేవిధంగా వేసవికాలం కావడంతో నిరుపేదలకు 3 నెలల పాటు వారి కుమార్తె రమాదేవి మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి విరాళం అందించారు.

## ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం

**వెల్దుర్తి, మార్చి21, ప్రభాతవార్త :** వెల్దుర్తి భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫిజియోతెరఫిస్టు కిరణ కుమార్ విభిన్న ప్రతిభావంతుల చేత వ్యాయామం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డౌన్‌సిండ్రోమ్ అంటే జన్య సంబంధమైన వ్యాధి అని ఈ వ్యాధిగ్రస్తులతో క్రోమ్‌జోమ్-21లో ఉండాల్సిన రెండు పోగులు కాస్తా 3గా ఉంటాయన్నారు. వీరికి తెలివితేటలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. ప్రత్యేకమైన విద్యాసౌకర్యాలు అవసరమవుతాయన్నారు. వీరు శిక్షణతో అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు ఎం.శాంతకుమారి, అరుణమ్మ, దివ్యాంగులు, దివ్యాంగుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలి

**గోనెగండ్ల మార్చి 21 ప్రభాతవార్త :** భరత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబాగాంధీ పాఠశాలలో నిర్వహించినటువంటి ప్రజ్ఞవికాసం పరీక్షలలో ఉత్తమ ఫలితాలు రాబట్టిన విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు వీరన్న, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఇన్చార్జి హెచ్ఎం అయ్యస్వాములు, యుటిఎఫ్ నాయకులు నరసింహులు, రామన్, చంద్రపాల్, గుమ్మల బాబు, జిక్రియ, కస్తూరి బాగాంధీ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రమాదేవి ప్రజ్ఞ వికాసం పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన ఐదుమంది విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించాలనే ఉద్దేశంతో ఇటువంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధిస్తే పాఠశాలలకు, తల్లిదం డ్రులకు, గ్రామానికి మంచి పేరు వస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్, విజయ్‌కుమార్, అమానుల్లాబేగ్, కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బంది రాధారాణి, దేవయాని, ఉమ, నాగరత్నమ్మ, ప్రత్యూష, విద్యార్థి సంఘం నాయకులు ఖాజా, సలీం, మోహన్, చిరంజీవి, చత్రపతి, రజాక్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బడిపిల్లలకు ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకే రాగిజావ అందిస్తున్నాం

**వెల్దుర్తి, మార్చి21, ప్రభాతవార్త :** బడిపిల్లలకు ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకే జగనన్న ప్రభుత్వం రాగిజావను అందిస్తుందని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, మండల జడ్పీటిసి సభ్యులు దాదిపోగు సుంకన్న అన్నారు. స్థానిక వెల్దుర్తి పట్టణంలోని ఎంపిపిఎస్ మెయిన్, జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నతపాఠశాలలో మంగళవారం రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని రవిరెడ్డి, జడ్పీటిసి చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థులకు వారే స్వయంగా గ్లాసుల్లో పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పేరుతో రుచికరంగా రోజుకోక మెనూను వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. బడికివెళ్తున్న పిల్లలకు కనీసం పౌష్టికాహారం అందించాలని గత పాలకులు ఆలోచించలేదన్నారు. అదేవిధంగా హరిజనవాడ పాఠశాలలో రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు జంబులన్న, విజయకుమారి, మేరిఫ్లారెన్స్, ఉపాధ్యాయులు మహేశ్వరరెడ్డి, వైకాపా నాయకులు వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరుని దర్శించుకున్న తెలంగాణ అటవిశాఖ ఎఫ్.డి.

**కొత్తపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** సప్తనదుల సంగమేశ్వరస్వామిని మంగళవారం తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ ఎఫ్‌డి శిథిజా దంపతులు సంగమేశ్వరం వేపదారు లింగంను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురామశర్మ ఆయన తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అటవిశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వం ఆశయం

**వెలుగోడు, మార్చి 21, ప్రభాతవార్త:** విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వ ఆశయమని అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్దలో నూతనంగా మంచి పోషకాహారమైన రాగిజావాను ఇస్తున్నారని మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జైపాల్ తెలిపారు. మంగళవారం జడ్పీ హైస్కూల్, ఎం.పి.పి. స్కూల్, దివ్యాంగుల పాఠశాలలో ఆయన రాగిజావా ఇచ్చే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున దీనిని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిట చైర్మన్ అచ్చయ్య, వైకాపా నాయకులు ఇలాయాస్‌ఖాన్, షంశీర్, తెలుగురమణ, ఆరిఫ్, షాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్‌ఇండియా వీరశైవ మహా సభ కమిటీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా నియామకం

**ఆలూరు, మార్చి 21, ప్రభాతవార్త :** ఆల్‌ఇండియా వీరశైవ మహా సభ కమిటీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ బి వీరభద్రగౌడ్ నియామితులయ్యారు. మంగళవారం రాష్ట్ర కమిటీని ఆల్‌ఇండియా వీరశైవ మహా సభ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే షమ్మనూరు, శివశంకరప్పలు ప్రకటించారు. ఆ కమిటీలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా వీరభద్రగౌడ్‌కు అవకాశం కల్పించారు. వీరభద్రగౌడ్ ఎంపిక పట్ల ఆలూరు నియోజకవర్గ వీరశైవ సంఘం అధ్యక్షుడు హోటల్ శాంతన్న, వీరభద్రగౌడ్, సభ్యులు బసవరాజుగౌడ్, ఈశ్వర్‌గౌడ్, గజేంద్రగౌడ్‌లు హర్షం వ్యక్తం చేశారు. వీరశైవ లింగాయతీల సంక్షేమానికి కృషి చేస్తానని వీరభద్రగౌడ్ తెలిపారు. తనకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లులో స్వాహా చేసిన సొమ్ము కట్టాల్సిందే

**తుగ్గలి, మార్చి 21, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇల్లుల పేరుతో స్వాహా చేసిన సొమ్ము కట్టాల్సిందేనని తహశీల్దార్ రవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన పక్కా గృహాలను లబ్దిదారులు, గ్రామ పెద్దలతో కలిసి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి మాట్లాడుతూ ఇందిరమ్మ పథకంలో భాగంగా గృహాలు నిర్మించకుండానే ప్రభుత్వ నిధులు స్వాహా చేసిన వారు తక్షణమే నగదును కట్టాలన్నారు. రాంపల్లిలో 156మంది లబ్దిదారులు పక్కా గృహాలు నిర్మించకుండానే బిల్లులు స్వాహా చేసినట్లు గతంలో విచారణ చేసిన అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని కావున వీరందరు తప్పక స్వాహా చేసిన నిధులు కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేంద్ర, ఎస్ఐ మల్లికార్జున, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, గాదిలింగప్ప, విఆర్ఓ రేష్మ తదితరులున్నారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి21, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గంధోధకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

**పత్తికొండ, మార్చి21, ప్రభాతవార్త:** ఏపీజేఏసీ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని రెవెన్యూ కార్యాలయ సిబ్బంది వారి సమస్యల పరిష్కరించాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాలి్సన టీఏలు, డీఏలు, బెనిఫిట్లు అన్ని వచ్చేంతవరకు ఈ నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు డ్యూటీ చేస్తామని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో తహసీల్దార్, వీఆర్వోలు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఇంతవరకు ఉద్యోగేతర పనులు చేయించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు విధులను పూర్తిగా బహిష్కరించి పూర్తిస్థాయిలో ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్నా ప్రభుత్వం ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. లేనిపక్షంలో దశలవారిగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుప్రసాద్, మద్దికెర తహసీల్దార్ నాగరాజు, దేవనకొండ తహసీల్దార్ సుదర్శన్, ఆర్ఐ రవికుమార్, వీఆర్వో సంఘం జిల్లా నాయకులు నాగేంద్ర, సుధాకర్, దినేష్, తుగ్గలి తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగిజావ ఎంతో మేలు

**మహానంది, మార్చి 21, ప్రభాతవార్త:** జగనన్న గోరుముద్ద పౌష్టికాహారంలో భాగంగా రాగిజావను పంపిణి చేపట్టడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం తమడపల్లె గ్రామంలో మండల పరిషత్ పాఠశాల యందు రాగిజావ పంపిణి కార్యక్రమం ఎంపీపీ చేతులమీదుగా ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి పౌష్టికారహారంలో భాగంగా బెల్లంతో కూడిన రాగిజావను విద్యార్థులకు అందించే కార్యమం చేపట్టడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ జనార్ధన్‌శెట్టి, ఎంఇఒ రామసుబ్బయ్య, ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థీ,విద్యార్థులకు అండగా నిలుస్తున్న చైడ్డుఫండ్

**కోవెలకుంట్ల, మార్చి 21, ప్రభాతవార్త :** పేద విద్యార్థులు విద్యను అభ్యసించడానికి చైల్డుఫండ్ స్వచ్చంద సంస్థ వారికి అండగా నిలబడి వారిని అదుకోవడమే చాలా అబినందనీయమని యస్‌ఐమౌళి అన్నారు. మంగలవారము చైల్డుంఫండ్ సంస్థ దత్తత గ్రామాలైన అమడాల, బిజినవేముల, ముదిగేడు, కమలపురి గ్రామాలకు చెందిన విద్యార్థీనీ విద్యార్థులకు పాఠశాలకు వెళ్లడానికివీలుగా సైకిళ్లను పంపిని చేశారు ఈపంపిణీ కోవెలకుంట్ల సబ్ ఇంస్పెక్టరు మౌళాలి చేతుల మీదుగా పంపినీ చేశారు ఈసందర్భముగా అమె మాట్లాడుతూ కంప్యుటరు కాలంలో కూడా పేదవారికి ఏదో రకముగా సహాయం చేయాలనే తపన పడుతున్న సంస్థ చైల్డ్ ఫండ్ సంస్థ అందుకుసంస్థ కోఆర్డినేటరు ఖాదరుభాషను అబినందిస్తున్నామని చెప్పారు. మహేష్, గోపి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామి ఆలయంలో అమావాస్య పూజలు

**- ఉగాదికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఈఓ ఆంజనేయులు**

**కౌతాళం, మార్చి21, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో మంగళవారం అమావాస్య కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి జలాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ ఎం.ఆంజనేయులు తెలిపారు. ఉగాది పర్వదినం బుధవారంరోజున పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం గురికాకుండా తాగునీరు, వసతి, అన్నదానం తదితర సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు.

## యువకులు క్రీడల్లో రాణించాలి

**- కబడ్డీ పోటీలను ప్రారంభించిన యువ నాయకులు గురునాథ్‌రెడ్డి**

**కౌతాళం, మార్చి21, ప్రభాతవార్త ;** యువకులు క్రీడల్లో రాణించాలని యువ నాయకులు గురునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని బాపురం గ్రామంలో భవానీ జాతర సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సాధన, పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిల్పారెడ్డి, ఎంపీటీసీ సౌభాగ్యమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, దేవదర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం ; డీఎం రఫిక్



**కౌతాళం, మార్చి21, ప్రభాతవార్త ;** ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ రఫిక్ కోరారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రమైన కౌతాళంలోని బస్సు ప్రాంగణాన్ని పరిశీలించారు. బస్సు ప్రాంగణంలో ఉన్నటువంటి బ్యానర్‌లు, బజాజ్ షోరూం వారి ఏర్పాటు చేసిన టెంట్‌ను తొలగించారు. ప్రభుత్వ స్థలంలో పలువురు ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగించాలని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అలాగే అక్కడ ఉన్నటువంటి ఆటో డ్రైవర్ల అందరినీ పిలిపించి బస్సు ప్రాంగణంలో ఎలాంటి ఆటోలు వదలకూడదని మందలించడం జరిగిందన్నారు. డిపో మేనేజర్ రఫిక్ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం అనుమతి లేకుండా కార్యకలాపాలు చేయకూడదన్నారు. అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అధికారి లేకున్నా ఫ్యాన్లు తిరుగుతున్న వైనం



**నంద్యాల, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పొదుపు పేరుతో ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుంటే ఖర్చును తగ్గించేందుకు అనేక నిబంధనలు పెట్టినప్పటికి మేమింతే మా పాలన ఇంతే అన్న రీతిలో నంద్యాల్లోని మున్సిపల్ కార్యాలయ సిబ్బంది వ్యవహారిసు_న్న తీరు ప్రత్యేకంగా ఉండడం విశేషం. ఒకదిక్కు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు 1వ తేదిన జీతాలుకూడ ఇవ్వలేని ఆర్థిక పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయన్న విషయం అందరికి తెలిసిందే. నంద్యాల మున్సిపల్ కార్యాల సిబ్బంది, అధికారులు వ్యవహారిస్తున్న తీరు వల్ల రోజుకోక సంఘటనలు చోటుచుసుకుంటున్నాయి. మున్సిపల్ కార్యాలయం అవినీతిమయం అయిందని విజిలెన్స్ లు, ఎసిబిలు, జిల్లా కలెక్టరు అకస్మిక తనిఖీలు చేసినప్పటికి వారి వ్యవహారశైలీలోమార్పు రాకపోవడం ప్రజలు చర్చించుకోవడం విశేషం. మూడు గేట్లకు తాళం వేశారని, ప్రజలు ఎందుకు వేశారని ప్రశ్నిస్తున్నారని ఓ అధికారిని ఓ విలేఖరి అడగగా, ప్రజలకు పనిపాట ఏమిలేదా ఈ విషయాన్ని మిమ్ములనే అడిగారా మమ్ములను అడగలేదే అని ప్రశ్నించడం విశేషం. మున్సిపల్ కార్యాలయంలో అధికారులు లేనప్పటికి ఖాళీ కుర్చీలున్నప్పటికి పైన ఫ్యాను గిరి గిరా తిరుగుతూ ఉండడం విశేషం. విద్యుత్‌శాఖ నుంచి ఏమైనా వీరు కరెంటు బిల్లు చెలి ్లంచకుండా ఉండేందుకు ఏమైనా ఒప ్పందం కుదుర్చుకున్నారేమో అన్న అనుమానాన్ని పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్యాలయంలో అధికారులు లేని సమయం లో ఫ్యాన్లు అపేసి విద్యుత్‌ను ఆదా చేయాలని పట్టణ ప్రజలు అకాంక్షిస్తున్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు

**పత్తికొండ, మార్చి 21, ప్రభాతవార్త :** సాగర్ సిమెంట్ సౌజన్యంతో మధు సిమెంట్ మార్కెటింగ్ వారి ఆద్వర్యంలో నిపుణులైన సివిల్ ఇంజనీర్లు ఎద్దుల సూర్యరెడ్డి, ఎద్దుల సత్యరెడ్డి, తరుణ్ శ్రీ వత్సవలు మంగళవారం పట్టణంలోని కెజిఎన్ ఫంక్షన్ హాల్‌లో భవన నిర్మాణ కార్మికులకు నిర్మాణ మెళకువలు నేర్పించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో 350మంది తాపి మేస్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మధు సిమెంట్ మార్కెటింగ్ అధినేత ఎద్దుల మహేశ్వరరెడ్డి గృహ నిర్మాణానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కాంక్రీట్ పని చేసే సమయంలో ఇసుక, సిమెంటు, కంకర, నీరు కలిపే నిష్పత్తుల వివరాలు తెలియజేశారు. దక్షిణ భారతదేశంలో 7ఫ్యాక్టరీలు ఉన్నా పెద్ద కంపెనీ సాగర్ సిమెంట్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ సిమెంట్ ఏఎస్ఎం హనుమంత రెడ్డి, టెక్నికల్ ఆఫీసర్ తరుణ్, గోపాల్, ముజీబ్, మధురెడ్డి, సురేంద్ర, సిమెంటు డీలర్లు రాందాస్, హోటల్ భాస్కర్, సమీర్, ఖాజా, సుంకన్న, సుబాన్, రామాంజనేయులు, భాస్కర్ పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : తహాశీల్దార్

**హొళగుంద, మార్చి 21, ప్రభాతవార్త :** సచివాలయ అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహాశీల్దార్ హుస్సేన్‌సాబ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని నెరణికి గ్రామంలో సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజల కోసం గ్రామాల్లోనే సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. అలాగే గ్రామంలో సచివాలయంలో వస్తున్న ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయ సేవల కోసం వస్తున్న ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయ సేవల కోసం వస్తున్న ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడి సమస్య విని ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

**- కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు**



**అవుకు, మార్చి21, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు మంగళవారం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఉగాది పండుగ తెలుగు వారి మొదటి పండుగని, ఉగాది రోజు నుండి కొత్త పనులు ప్రారంభించుట, పాడిపంట, షడ్రుచుల సమ్మేళన, ఉగాది పచ్చడి ఈ పండుగ యొక్క ప్రత్యేకత అని తెలియజేశారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని ఉగాది పచ్చడి యొక్క సందేశమని తెలియజేశారు. తెలుగువారికి అత్యంత శ్రేష్ఠమైన పండుగ ఉగాది, కొత్త వస్త్రాలు ధరించడం కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకగా జరుపుకోవడం ఉగాది రోజున ఆనవాయితీ అని ఆయన తెలియజేశారు. ఈ ఉగాది పండుగ విద్యార్థులు వారి తల్లిదండ్రుల జీవితాలలో ఆనందం నింపాలని ప్రతిఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని మనసారా కోరుకుంటు తెలుగువారికి నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పాఠశాలలోని విద్యార్థులకు ఉగాది పచ్చడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ ఇష్టంతో కష్టపడి చదవాలి

**గడివేముల, మార్చి21, ప్రభాతవార్త ;** ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలని గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠవాల హెచ్ఎం ఎం.రామేశ్వరరావు ఫేర్‌వెల్ డే వేడుకల్లో అన్నారు. ఆయన మాట్లాడుతూ 1985వ సంవత్సరంలో ఐదు మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించామని, నేడు దాదాపు 1600 మంది విద్యార్థులు శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఐదు మందితో ప్రారంభించిన ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు నలుగురు ఉపాధ్యాయ వృత్తిలో ఒకరు వైద్యాధికారిగా విధులు నిర్వహిసు_న్నారన్నారు. పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులు మానసిక ప్రశాంతతో ధైర్యంగా ఎదుర్కోవాలని పాఠ్యాంశాల్లోని అన్ని సిలబస్‌ను చదివి పూర్తిగా అర్థం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితం సాధించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఈ సమయం ఎంతో కీలకమైందన్నారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లు, సినిమాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాఘవేంద్ర, కృష్ణకాంత్, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, అబ్దుల్‌రావూఫ్, గఫూర్, చెన్నయ్య, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపురం గ్రామ ఉపాధి పనుల్లో అక్రమాలు

**- ఉపాధి హామీ పనుల్లో టిఏ,ఎఫ్ ఏల చేతివాటం**

**వెలుగోడు, మార్చి 21, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలో అబ్దుల్లాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని మహాత్మ గాంధీ జాతీయ హామ పనుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని గ్రామ సర్పంచ్ అంబాల నాగలక్ష్మమ్మ తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతు ఉపాధి హామీ పసనులకు వెళ్ళిన వారికి, జిందాల్ ఫ్యాక్టరిలో పని చేసేవారికి, పనికి వెళ్ళలేని ముసలివారికి, హోటల్ యజమానులకు రోజు ఉపాధి హామీ పనులకు వెళ్ళినట్లు ఫీల్డ్ అసిస్టెంట్‌లు హాజరు వేసి ఇష్టానుసారంగా డమ్మి ఉపాధి కార్మికులకు ఎంతో కొంత చెల్లించి మిగిలిన పైకం మొత్తం స్వాహ్ చేస్తు టిఏ,ఎఫ్ఏలు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆమె తెలిపారు. ఇది ఇలా ఉండగా లెక్కలు తెలియని అమాయక డమ్మి ఉపాధి హామీ కార్మీకులకు రూ.500లు మాత్రమే ఇచ్చి మిగితా పైకం స్వాహ్ చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దష్టికి తీసుకు వెళితే డమ్మి ఉపాధి హామీ కార్మీకులను ఫల్డ్‌కు తీసుకెళ్ళి ఫోటోలు తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టాలి

**ఆత్మకూరు, మార్చి 21, ప్రభాతవార్త:** పట్టణంలోని 24 వార్డులలో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, ఎన్.స్వాములు, సురేంద్ర డిమాండ్ చేశారు. అధికారులెఉ, ప్రజాప్రతినిధులు వేసవి కాలం ప్రారంభమైందని, పట్టణంలో పలుకాలనీలలో నీటి ఎద్దడి ఉందని, అధికారులు ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తున్నారని, సమస్యలు మాత్రం పరిష్కారించడంలేదని, దీనిని ఆసరగా చేస్తుకొని నీటిని వ్యాపారస్తులు అధిక ధరలకు అమ్ముతున్నారని, కనీసం చెడిపోయిన చేతి పంపులను కూడ మరమ్మత్తులు చేయలేదన్నారు. కావున అధికారులు ఇప్పటికైన స్పంధించి తగు జాగ్రత్తలు చేపట్టాలని లేని పక్షంలో సిపియం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో రాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యేలపై దాడి చేయడం దుర్మార్గపు చర్యలు



**గూడూరు, మార్చి 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యేలపై దాడులు చేయడం దుర్మార్గపు చర్యలు అని కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు టీడీపీ శ్రేణులు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో దాడులకు పాల్పడ్డ ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి పాలైన వారు జీర్ణించుకోలేక ఇలాంటి దాడులకు పూనుకుంటున్నారని ఆరోపించారు. అభివృద్ధి చేయలేక దాడులకు, ధౌర్జన్యాలకు దిగడం హేయమైన చర్య అన్నారు. ప్రజల్లో వైకాపాపై నమ్మకం సన్నగిల్లిందని, వైకాపా విశ్వాసం కోల్పోయిందని, రానున్నది టీడీపీ పాలనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బతకన్న, నాయుడు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడుతో విద్యారంగంలో పెను విప్లవం

**తుగ్గలి, మార్చి 21, ప్రభాతవార్త :** నాడు-నేడుతో విద్యారంగంలో పెనువిప్లవాన్ని సృష్టించి ప్రతిఒక్కరికి కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విశేష కృషి చేస్తున్నారని తుగ్గలి ఎంపిటిసి రాజు, పెండేకల్ విద్యాకమిటీ చైర్మన్ నాగరాజులు పేర్కొన్నారు. మంగళవారం తుగ్గలి, పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా తుగ్గలి హెచ్ఎం ఉమా, పెండేకల్లు ఆర్ఎస్ హెచ్ఎం మైఖేల్‌ల సమక్షంలో రాగి మాల్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం అందించడమే సిఎం జగన్ లక్ష్యమని అన్నారు. తుగ్గలి పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్, సుధాకర్‌గౌడ్, అంగడి లోకేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్, పెండేకల్ ఆర్ఎస్ ఉపాధ్యా యులు శివశంకర్‌రెడ్డి, రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజు తదితరులున్నారు.

# పాఠశాలల్లో వాచ్‌మెన్ల నియమకానికి ఉత్తర్వులు

**నంద్యాల టెక్కె, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 5388 మంది నైట్ వాచ్‌మెన్ల నియామకానికి ప్రభుత్వం ఉత్తర్వుల జీఓ ఎంఎస్‌నం.30ని జారీచేసింది. ఈసందర ్భంగా ఒక్కొక్క వాచ్‌మెన్‌కు నెలకు రూ.6 వేలు వేతనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరి నియామకానికి నిబంధనలు కూడ విడుదల చేసింది. మొదటి ప్రయార్టీగా మధ్యాహ్నభోజనం తయారుచేసే వారికి, అయా భర్తకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, రెండవ ప్రాధాన్యంగా గ్రామంలో పట్టణంలో స్థానికంగా ఎక్స్‌సర్వీస్‌మెన్ మిలటరీలో పనిచేసి పదవీవిరమణ పొందిన వారికి వారు దొరకపోతే మూడవ ప్రాధాన్యతగా తల్లిదండ్రుల కమిటీ అధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి గ్రామంలో ఉన్న మంచి వ్యక్తిని అర్హులైన వారిని నియమించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ జారీచేసిన ఉత్తర్వుల మేరకు నాడు నేడు పాఠశాలల్లో కోట్లాది రూపాయలు ఖర్చుచేశారు. వీటిని డ్యామేజ్ కాకుండా పర్యవేక్షించడంతో పాఠశాలల్లో మందుబాబుల అగడాలకు ఎలాంటి అవకాశం లేకుండా ఈవాచ్‌మెన్ల నియామకం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఏవిఎస్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



**గోనెగండ్ల మార్చి 21 ప్రభాతవార్త :** సమైక్య ప్రజాతంత్ర ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించిన యుటిఎఫ్ వ్యవస్థపాక ప్రధాన కార్యధర్శి అప్పారి వెంకటస్వామి ఆశయ సాధనకు ప్రతి యుటిఎఫ్ కార్యకర్త కృషి చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యస్ నరసింహులు అన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి 22వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు రామన్, చంద్రపాల్ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి సంఘం అభివృద్ధికి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు నిర్మించి ఉపాధ్యాయులకు అనేక హక్కులను, రాయితీలను కల్పించడంలో ఎనలేని కృషి చేశారు. అనే ఉద్యమాలు చేసి సాధించిన హక్కులను నేడు క్రమంగా ఒక్కొక్కటిగా కోల్పోతున్నాం. కావున ఏవిఎస్ చూపిన బాటలో పయనిస్తూ యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమాన్ని మరింత సమున్నతంగా తీర్చి దిద్దుతూ, ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రవేటికరించే విద్యావిధానాలను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విద్యా రక్షణ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చుదామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు విజయ్‌కుమార్, దుబ్బన్న, జిక్రియ, స్వర్ణమంజుల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న గోరు ముద్దలో రాగిజావ



**నందికొట్కూరు, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న జగనన్న గోరు ముద్దలో విద్యార్థులకు అదనంగా రాగిజావా ఇచ్చేందుకు ఏర్పాటు చేసింది. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల తొలిరోజు అంధిస్తున్న రాగిజావను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం విద్యార్థులకు నాడు-నేడు కింద ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి ప్రభుత్వానికి, పాఠశాలకు పేరు తేవాలన్నారు. అందరు అరోగ్యంగా ఉండాలని కోట్లు ఖర్చు చేసి పోషకాహారం అంధిస్తున్నదన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మేరిసుమలత, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ చక్రపాణి, వైకాపా నాయకులు పి.రమేష్, శాలిభాష, సిబ్బంది పాల్గొన్నారు.

# 'విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం- జడ్పీచైర్మేన్'



**కొలిమిగుండ్ల, మార్చి 21, ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాగిజావ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లాల జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థ పటిష్టం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించడానికి వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోమశేఖర్, వైవిఎస్ నారాయణరెడ్డి, విద్యాకమిటీ చైర్మేన్ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రాగిజావా అందజేత



**కౌతాళం, మార్చి21, ప్రభాతవార్త ;** మండలంలోని నదిచాగి జిల్లా పరిషత్ కన్నడ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ కన్నడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్ద పథకంలో రాగిజావా పంపిణణ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మంగళవారం నుంచి వారంలో మూడు రోజులు ఉదయం పాఠశాలలో విద్యార్థులకు రాగిజావా అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పాఠశాలలో జగనన్న గోరుముద్ధ పథకంలో పెను మార్పులు చేసి వారంలో దాదాపుగా 15 రకాల వంటలను, వారంలో ఐదు రోజులు కోడిగుడ్లను పంపిణీ చేస్తామన్నారు. మూడు రోజుల స్వీట్ చిక్కీలు పంపిణీ చేస్తున్నా సంగతి తెలిసిందేనన్నారు. వీటన్నిటితో అదనంగా మంగళవారం నుంచి రాగిజావా అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాగిజావా అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఈశ్వరప్పగౌడ, ఎంపీటీసీ లింగన్నగౌడ, పాఠశాలల హెచ్ఎంలు గురురాజశెట్టి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు మహాదేవ, ఈరమ్మ, భాగ్యశ్రీ, ప్రసాద్‌తో పాటు లక్ష్మీనారాయణశెట్టి, నారాయణప్ప, ముదెప్పగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు రాగిజావా పంపిణీ



**ఆస్పరి, మార్చి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రాగిజావాను జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం సుజాత ఆద్వర్యంలో సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, జిల్లా పరిషత్ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గోవర్ధన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు విద్యాభివృద్ధి, ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వారంలో 3రోజులు ఉదయం, మద్యాహ్నం రాగిజావాను అందించడం జరుగుతుందన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో మార్పులు చేసి వారంలో ఐదురోజుల పాటు కోడిగుడ్డు, స్వీట్లు, చిక్కిలు పంపిణీ చేస్తుందన్నారు. వీటిని పంపిణీ చేయడంతో ఆరోగ్యంగా కూడా ఉంటారన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు అందించే పౌష్టికాహారం ద్వారా విద్యార్థులకు రక్తహీనత, ఐరన్ లోపాలు వంటి సమస్యలు రాకుండ ఉంట ాయన్నారు. అలాగే మండలంలోని 53పాఠశాలల్లో రాగిజావా పంపిణీ కార్యక్రమం ఆయా పాఠశాలల హెచ్ఎంలు, నాయకులు పంపిణీ చేసినట్లు ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖాదర్‌లింగస్వామి దర్గాలో సందడి చేసిన భక్తులు....

**కౌతాళం, మార్చి21, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో కొలువుదీరిన ఖాదర్‌లింగస్వామి దర్గాలో మంగళవారం అమావాస్య సందర్భంగా భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దర్గా పీఠాధిపతి సయ్యద్‌మున్నాపాషా మాట్లాడుతూ అమావాస్యకు దర్గాకు వచ్చిన భక్తులందరికీ తగు సౌకర్యాలు కల్పించామన్నారు. అలాగే బుధవారం ఉగాది సందర్బంగా దర్గాలో అనాది కాలం నుంచి వస్తున్న ఆచారాన్ని కుల మతాలకు అతీతంగా పంచాంగ పఠనం చేయడం జరుగుతుందన్నారు. భక్తుల రాకతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది.

# పకడ్భంధిగా హద్దులు గుర్తించండి



**కొత్తపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** బుహాక్కూ భూరక్ష 2020 రీ సర్వే పూర్తి అయిన పొలాల హద్దులను పకడ్బంధీగా గుర్తించాలని ఎం.పి.డి.ఓ. మేరీ తెలిపారు. మంగళవారం నందికుంట గ్రామంలో పొలాల రీసర్వే పనులను ఆమె పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ఎప్పటికప్పుడు రిపోర్టు పంపాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డ శ్రీనువాసులునాయుడు, గ్రామ సర్వేలు శ్రీనువాసులు, సురేష్, నాగమణి, ఆయా గ్రామాల వి.ఆర్.ఏ.లు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం

**దేవనకొండ, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్, హౌసింగ్, ఈఈ గురుదాస్‌లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని జగనన్న గృహాల నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ ఆర్సిలెవెల్ ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రతిరోజు జగనన్న ఇళ్ల లబ్దిదారులతో కలిసి వారికి అవగాహన కల్పిస్తూ లబ్దిదారులు ఇండ్లు కట్టుకునేలా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తహాశీల్దార్ సుదర్శనం, హౌసింగ్ ఏఈ అనిరుద్ బాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ నీలకంఠేశ్వర నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కర్నూలు అగ్రసేని ఆసుపత్రి గుర్తింపును వెంటనే రద్దు చేయాలి

**ఆలూరు, మార్చి 21, ప్రభాతవార్త :** జర్నలిస్టులపై దాడులకు ప్రయత్నించిన కర్నూలు అగ్రసేని ఆసుపత్రి గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు స్వరూప్‌కుమార్ డిమాండ్ చేవారు. మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఏపియుడబ్లు ్యజె ఆలూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరభద్రి, రాజుల ఆద్వర్యంలో కర్నూలు అగ్రసేని ఆసుపత్రి గుర్తింపును వెంటనే రద్దు చేయాలని నిరసన చేపట్టి తహాశీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలో కొత్త అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక ఉన్న అగ్రసేని ఆసుపత్రిలో రోగులు, రోగుల బంధువుల ఇబ్బందులను కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై దాడి చేసిన అగ్రసేని ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కృష్ణ, భీమా, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకే వస్తువులు విక్రయించాలి - ఎస్ఐ

**మహానంది, మార్చి 21, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో చిరువ్యాపారులు వస్తువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని మహానంది ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు. మహానందిలో పోలీస్‌స్టేషన్ నందు చిరువ్యాపారులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహానందిక్షేత్రానికి కన్నడభక్తులు ఉగాది సందర్భంగా అధిక సంఖ్యలో వస్తున్నారు. అయితే వస్తు విక్రయాలు అధిక ధరలకు విక్రయించకుండా నిర్ణిత ధరలకు మాత్రమే విక్రయించాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది చిరువ్యాపారులు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** అగ్రసేని ఆసుపత్రి సిబ్బంది అరాచకాలపై కవరేజ్‌కి వెళ్లిన మీడియా ప్రతినిధులపై దౌర్జన్యం, దాడికి ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏపియుడబ్ల్యుజె నాయకులు అన్నారు. మంగళవారం ఏపియుడబ్లు ్యజె తరుపున జర్నలిస్టులు సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలో కొత్త అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక ఉన్న అగ్రసేని హాస్పిటల్‌లో చికిత్సకు వెళ్లిన రోగులు, రోగుల బంధువులపై డాక్టర్ దౌర్జన్యం చేయడమే కాకుండ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు భాదితులు మీడియా దృష్టికి తీసుకొచ్చారని దీంతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆసుపత్రికి చేరుకుని భాదితుల వాయిస్ తీసుకునేందుకు ప్రయత్నించారని అయితే ఇది గమనించిన అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, సెక్యూరిటీ గార్డులు లోపలికి రాకూడదని అడ్డుకున్నారన్నారు. అంతటితో ఆగకుండ మీడియా ప్రతినిధులపై దాడికి, దౌర్జన్యానికి ప్రయత్నించారన్నారు. జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు అధికమయ్యాయని ఈ విషయంపై అనేకమార్లు ఆందోళనలు చేపట్టడం జరిగిందని కానీ జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు ఆగడం లేదన్నారు. జర్నలిస్టులపై దౌర్జన్యం, దాడికి ప్రయత్నించిన యాజమాన్యం, సిబ్బందిపై తక్షణమే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూడాలని వారు సబ్ కలెక్టర్‌ను కోరారు.

# వేలంలో పంచాయతీ అదాయం



**కోవెలకుంట్ల, మార్చి 21, ప్రభాతవార్త :** వేలంలో మేజరు పంచాయితీ అదాయం గతం కంటే ఈ ఏడాది పెరిందని డోన్ డియల్‌పిఓ వరప్రసాదు చెప్పారు. మంగళవారము మద్యహ్నము కోవెలకుంట్ల మేజరు పంచాయితీ సంతమార్కెట్, దినమారె ్కట్‌ల వేలం కార్యక్రమంలో సర్పంచు మెట్ల, సరళ, ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి అద్వర్యంలో ఈఓ బాలాంనేయులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డోన్ డివిజనల్ పంచాయితీ అదికారి వరప్రసాదు పాల్గొన్నారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ వెలం అంటే చాలా చోట్ల కాస్త వివాదముగా ఉంటుంది. కాని ఇక్కడ ఎంతో ప్రశాంతముగా వేలాలు జరుగడము సంతోషమన్నారు. అందులో బాగంగా సంతమార్కెట్ గతంలో రూ 2259000 లుకగా ఈ ఏడాది రూ 2537000 పలికిందని చెప్పారు. అలాగే దినమార్కెట్ గత ఏడాది రూ 1151000ఉంగా ఈసారి తక్కుదవ మొత్తం లో అంటే 801000మాత్రమే పలికిందని చెప్పారు. మరోక మార్కెట్ బస్టాండు వాయిదా పడిందని చెప్పారు. అలాగే కమేళ 6500ఉండగా ఈసారి 7200పలికిందని చెప్పారు. త్వరలోనే బస్టాండు కూడా వేలం పాల నిర్వహిసా_మని చెప్పారు. ఈకార్యక్రమంలో సిబ్బంది సునీత తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులపై దాడి యత్నాన్ని ఖండిస్తున్నాం-ఏపియుడబ్ల్యూజె



**వెల్దుర్తి, మార్చి21, ప్రభాతవార్త :** కర్నూలు పట్టణంలోని అగ్రసేని హాస్పిటల్ వద్ద రోగి బంధువులు చేపట్టిన నిరసనను వార్త పరంగా కవరేజ్ చేయటానికి వెళ్లిన పాత్రికేయులపై హాస్పిటల్ యాజమాన్యం దాడికి యత్నించడాన్ని వెల్దుర్తి మండల ఏపియుడబ్ల్యూజె కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ దాడి యత్నాన్ని నిరసిస్తూ స్థానిక తహాశీల్దార్ కార్యాలయానికి వెల్దుర్తి మండల కమిటీ కార్యవర్గసభ్యులంతా కలిసి మంగళవారం తహాశీల్దార్ రాజేశ్వరికి ఏపియుడబ్ల్యూజె మండల అధ్యక్షులు షేక్.అమీర్, కార్యవర్గసభ్యులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లా_డుతూ ఇటీవల పాత్రికేయులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. పత్రికాస్వేచ్ఛను హరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దాడికి యత్నించిన హాస్పిటల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా వారు కోరుతున్నారు. మండల కార్యవర్గసభ్యులు ఈశ్వరయ్య, తాజ్‌బాబ, నజీర్, రాజశేఖర్, దస్తు, చిన్న, హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో రాగిజావా పంపిణీ చేసిన విద్యా కమిటీ చైర్మన్

**పత్తికొండ, మార్చి21, ప్రభాతవార్త:** పత్తికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండ్రోపేట బాలికల పాఠశాల నందు ప్రభుత్వం చేపటినటువంటి రాగిజావా పంపిణీ కార్యక్రమాన్ని విద్యాకమిటీ చైర్మన్ నెట్టేకంటయ్య మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం పత్తికొండ మండలం దేవనబండ గ్రామంలో హైస్కూల్‌లో రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు రక్తహీనత, పోషక ఆహారం అందించడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు, పోషకాలు ఉండే విధంగా రాగిజావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. విద్యార్థులు చదువులతోపాటు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం చేపటినట్లువంటి మెనూలో భాగంగా రాగిజావా ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాగిజావా తాగడం వల్ల విద్యార్థులకు హిమోగ్లోబిన్ పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవనబండ సర్పంచ్ ప్రవీణ, గాంధిరెడ్డి, మండ్రోపేట బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాసీంసాహెబ్, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, వెంకటేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డోన్ నియోజకవర్గ అభివృద్ధి నభూతో నభవిష్యత్ - వైసీపీ నాయకులు



**బేతంచెర్ల,మార్చి21,ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి డోన్ నియోజకవర్గంలో జరిగిన అబి. వృద్ధి నభూతో నభవిష్యత్ అని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు అన్నారు.మండలానికి పాలిటెక్నిక్ కళాశాలను రూ.36కోట్లతో మంజూరు చేయడంతో మంగళవారం యువత,వైసీపీ నాయకులు పాతబస్టాండ్‌కు ర్యాలీగా వచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వాతం త్ర్యం వచ్చిన నాటి నుండి డోన్ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్ర మంత్రులుగా రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన జరగని అభివృద్ధి ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మూడున్నర సంవత్సరాలలో కనివిని ఎరుగని విధంగా దాదాపు రూ.2800కోట్లతో అభివృద్ధి చేశారన్నారు.గతంలో ఎప్పుడు ఇంత అభివృద్ధి జరగలేదని భవిష్యత్‌లో కూడా ఇంత అభివృద్ధి చేయడం బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికే సాధ్యమవుతుందని వారన్నారు.సాధారణ ఎన్నికల సమయంలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే డోన్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు వంద శాతం హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక రహదారులు, విద్యా సంస్థలను మంజూరు చేయించడం జరిగిందన్నారు.బేతంచెర్ల మండలానికి జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, ఐటీఐ, ఎస్ఎంఎస్ ఈ,స్కిల్ డెవలప్‌మెంట్ వంటి విద్యాసంస్థలను ప్రారంభించడం జరిగిందన్నారు.కొత్తగా రాష్ట్రంలో ప్రకటించిన మూడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో బేతంచెర్లకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను రూ.36కోట్లతో ప్రకటిండం హర్షణీయమన్నారు.2023-24విద్యా సంవత్సరం నుండే ఈ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభించడం జరుగుతుందన్నారు.యువతకు విద్యా,ఉపాధి,ఉద్యోగ అవకాశాలను కల్పిండమే ధ్యేయంగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పనిచేస్తున్నారని వారన్నారు.యువత తమ కోసం ఆర్థిక మంత్రి చేపడుతన్న అభివృద్ధి పనులు హర్షణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గూని నాగరాజు,మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడు,కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి,దస్తగిరి,మండల సచివాలయ కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,శేఖర్‌రెడ్డి,పలువురు నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**గడివేముల, మార్చి21, ప్రభాతవార్త ;** మండలంలోని మంచాలకట్ట గ్రామంలో అకాల వర్షం, వడగండ్లవాన వల్ల నష్టపోయిన పంటలను పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. పంటలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో నష్టపోయిన అరటి, మిరప, మామిడి, మొక్కజొన్న, మునగ పంటలను పరిశీలించి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంటలు జాబితాను పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, రైతు విభాగం జిల్లా అద్యక్షులు శిరువ శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, పెసరవాయి శ్రీకాంత్‌రెడ్డి, బొల్లవరం భూపాల్‌రెడ్డి, కాలునాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ విజయ్‌సింహారెడ్డి, వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీమఠంలో భక్తుల రద్దీ

**మంత్రాలయం,మార్చి 21,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది.ఉదయం నుండే శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అమావాస్య,ఉగాది పర్వదినం కలిసి రావడంతో శ్రీమఠం భక్తులతో కిటకిటలాడింది.శ్రీమఠం ప్రాకారం,భక్తుల క్యూలైన్లు,పరిమళ ప్రసాద కౌంటర్లు ,అన్నపూర్ణ భోజనశాల,పుణ్యస్నానాలు ఆచరించే తుంగభద్ర నదీతీరం భక్తులతో నిండిపోయాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు వేకువ జామునుండే స్వామివారి బృందావనానికి పూజలు నిర్వహించారు. సుప్రభాతసేవ,నిర్మల విసర్జన సేవ,రాయర పాదపూజ,మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు.ఏపి నుండే కాక కర్నాటక,మహారాష్ట్ర,తమిళనాడు,తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

## రాష్ట్రంలో విద్యకు పెద్దపీట - మేయర్ బి వై రామయ్య

**కర్నూలు మున్సిపల్, మార్చి 21, ప్రభాతవార్త:** దేశంలో విద్యకు పెద్ద పీట రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న గోరుముద్ద పథకం మెనులో మరో పోషకాహారం రాగిజావను చేర్చి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా నగర మేయర్ బి వై రామయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డు గణేష్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో విద్యకు వేల కోట రూపాయలు కేటాయించిన ప్రభుత్వం లేదని ఇది వైయస్ జగన్‌కే సాధ్యమయిందన్నారు. జగనన్న గోరుముద్ద ద్వారా బడి పిల్లలకు వారానికి మూడు రోజులు రాగిజావ అందించేందుకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వం నాసిరకం మధ్యాహ్నభోజనాన్ని అందించేవారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో కేవలం రూ.450 కోట్లు కేటాయించగా, వైసీపీ ప్రభుత ంలో రూ.1,824 కోట్లు కేవలం విద్యార్థుల పౌష్టికారహారానికి ఖర్చుచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వీరలింగాయత్ కార్పొరేషన్ డైరెక్టరు ఎన్ గోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కుమార్‌రెడ్డి, నాయకులు కనికే శివరాం స్వామి, అనిల్‌కుమార్, అయ్యస్వామి, తిరుపాలు, చిన్న, శ్రీనివాసులు యాదవ్, సంతోష్, లక్ష్మీపతి, వెంకటరమణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గోరుముద్దలో పోషకాలతో కూడిన రాగిజావ



రాగిజావను విద్యార్థులకు అందిస్తు వారు సేవిస్తున్న ఎంపీ, కలెక్టరు

**నంద్యాల విద్య, మార్చి 21, ప్రభాతవార్త:** జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు మరో పౌష్టికాహారమైన రాగిజావను అందించే బృహత్తర కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లె క్యాంపు కార్యాలయంనుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌తో పాటు నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ విద్యార్థులు ఈకార్యక్రమాన్ని లైవ్ ద్వారా వీక్షించారు. ఈసందర్భంగా కలెక్టరు, ఎంపీలు మాట్లాడుతూ జిల్లాలోని 1369 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 1.53 లక్షల విద్యార్థులకు రాగిజావ 150 ఎంఎల్ అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్నభోజన పథకంలో మెను మార్పులు తీసుకువచ్చి రోజుకోక మెను ప్రకారం రుచికరమైన పౌష్టికాహారంతోకూడిన ఆహార పదార్థాలు అందిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాలన్ని నివారించేందుకు బెల్లంతో కూడిన రాగిజావను అందించే మంచి కార్యక్రమం విద్యార్థులకు ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. మూడు రోజుల రాగిజావ, మరో మూడు రోజులు బలవర్ధకమైన చిక్కిని విద్యార్థులకు ఇస్తున్నామన్నారు. వీటితో పాటు పిల్లలకు విద్యాకానుక కింద పుస్తకాలు, బైలింగ్వల్ టెక్స్టుబుక్స్, 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌లు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు వీటన్నింటిని సద్వినియోగం చేసుకొని బాగ చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టరు సూచించారు. అనంతరం విద్యార్థులతో పాటు రాగిజావను సేవించి విద్యార్థులకు పంపిణీ చేశారు. సమావేశంలో డిప్యూటి డిఇఒ మహమ్మద్‌బేగ్, ఏడి గోపాల్, ఎంఇఒ బ్రహ్మం, సిఆర్‌పిలు పుల్లయ్య, దానమయ్యతో పాటు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## గోరుముద్దలో రాగిజావను ఇవ్వాలి : ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో పిల్లల ఆరోగ్యం కోసం రాగి జావను కూడ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బి క్యాంపు నందు నిర్వహించిన రాగి జావ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పాణ్యం ఎమ్మెల్యే, టిటిడి పాలక మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టరు కోటేశ్వర్‌రావు, నగర మేయర్ బి వై రామయ్య, డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుకలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పుష్టికర ఆహారాన్ని అందించడంతో పాటు వారికి విద్యపట్ల ఆసక్తిపెరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు రాగిజావను అందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కల్లూరు మండల ఎంఇఓ శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది, విద్యాకమిటీ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సిఐ శ్రీనివాసులు




**మంత్రాలయం,మార్చి 21,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న వాటర్ ప్లాంట్‌ను సిఐ శ్రీనివాసులు మంగళవారం ప్రారంభించారు.గతంలోనే ఉన్న వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు గురికావడంతో సిఐ ప్రత్యేక చొరవ తీసుకొని మైనర్ రిపేరీలు చేయించి ప్రజలకు,భక్తులకు వాటర్‌ను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ వాటర్ ప్లాంట్‌ను అందుబాటులోకి తెచ్చారు.ఈ వాటర్ ప్లాంట్‌లో ఒక రూపాయి కాయిన్ లేదా రెండు రూపాయల కాయిన్ వేస్తే ఒక లీటర్ వాటర్ వస్తుందన్నారు.ఐదు రూపాయల కాయిన్ వేస్తే పది లీటర్ల నీటిని తీసుకోవచ్చుని తెలిపారు.ఎండాకాలం ప్రారంభం కావడంతో భక్తులు,ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ నీటి సౌకర్యం 24 గంటలు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,సిబ్బంది రఘు తదితరులు పాల్గొన్నారు.

## సిరి ధాన్యాల పంట ఉత్పత్తులను పెంచండి

### - పోషక విలువలతో రోగాలు దూరం - జాయింట్ కలెక్టరు

**నంద్యాల, మార్చి 21, ప్రభాతవార్త:** సిరిధాన్యాల పంటలను పండించేందుకు రైతులను ప్రొత్సాహించాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టరు టి నిశాంతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ హాల్‌లో అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవ సందర్భాలు పురష్కరించుకొని డిఆర్‌డిఏ అధ్వర్యంలో కృషి విజ్ఞానకేంద్ర, ఐసిడిఎస్ తదితర శాఖల సహకారంతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ పోషక విలువలు గల చిరుధాన్యాల పంట ఉత్పత్తులను పెంచాలని పోషక విలువలతో కూడిన చిరుధాన్యాలు రోగాలను దూరం చేస్తాయని తక్కువ వర్షపాతంతో అధిక దిగుబడినిచ్చే చిరుధాన్యాల పంటల దిగుబడులను పెంచేందుకు అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చిరుధాన్యాలతోచేసిన పదార్థాలను స్వయం తిని రుచిచుశారు. చిరుధాన్యాల పంట ఉత్పత్తులు పండించే విధానాన్ని అడిగి తెలుసుకు న్నారు. నేటి కలుషిత ప్రపంచంలో కల్తీ ఆహార పదార్థాలు సేవించడం వల్ల ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని కల్తీని నివారించాలంటే ప్రతిఒక్కరు అధిక పోషక విలువలున్న చిరుధాన్యాలను ఆహారపదార్థాల్లో వినియోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు. పది చిరుధాన్యాల స్టాల్స్‌ను సందర్శించి పదార్థాలను రుచిచుశారు. సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులకు అడుగడుగున అభయమిచ్చే దేవుడు కోనేటి ఆంజనేయస్వామి



**కర్నూలు రూరల్,మార్చి 21,ప్రభాతవార్త :** ఓర్వకల్ మండలంలోని కాల్వబుగ్గ సమీపాలన వెలసిన కోనేటి ఆంజనేయస్వామి (నరసింహ స్వామి ముఖంతో దర్శనమిచ్చే) భక్తులకు అడుగడుగున అభయమిచ్చే దేవుడని ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. మంగళవారం కోనేటి ఆంజనేయస్వామిని చైర్మన్ బేతం కృష్ణుడు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పూజారులు చైర్మన్‌తో అర్చన చేయించి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు మాట్లాడుతూ ఎంతో పురాతన కాలం నాటి కోనేటి ఆంజనేయస్వామిని దర్శించుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అలాగే శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి ఈ దేవాలయం పచ్చని అరటితోటల మద్య ప్రకృతి అందాల మద్య ఉండడం తనకు మంచి అనుభూతినిచ్చిందన్నారు. ఈ దేవాలయం పురాతన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## 18సం॥ల పంపిణీ స్థలం ఆగేనా..కొనసాగేనా..!

:- హద్దులు ఏర్పరిచేందుకు వచ్చిన రెవెన్యూ సిబ్బంది వెనక్కి

:- బిసి నిధులతో కొన్న స్థలం కాదని స్పష్టత ఇచ్చిన తహశీల్దార్

**మద్దికెర,మార్చి 21,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో హెచ్‌పి పెట్రోల బంకు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో హద్దులు ఏర్పాటు చేసి రాళ్లు నాటడానికి వచ్చిన రెవెన్యూ అధికారులను గతంలో పట్టాలు పొందిన వారు గతంలో పట్టాల అర్హత జాబితాలో పేర్లు ఉన్న లబ్దిదారులు తహశీల్దార్ నాగరాజును మంగళవారం అడ్డుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే గతంలో ఇదే స్థలంలో రాళ్లు నాటినప్పటికీ అధికార పార్టీ వారు కొన్ని సంబరాల కోసం పీకేయడం జరిగింది. ప్రస్తుతం అవే రాళ్లు నాటడానికి వచ్చిన రెవెన్యూ సిబ్బందిని మరియు వారి వెనక వచ్చిన వైసిపి ప్రజా ప్రతినిధులను,నాయకులను, లబ్దిదారులను అడ్డుకోవడం జరిగింది. టిడిపి నాయకుడు ధనుంజయ,ఎమ్మార్పీఎస్ నాయకుడు రాఘవేంద్రలు మాట్లాడుతూ ఎలాంటి అఖిలపక్షం ఏర్పాటు చేయకుండ గతంలో ఎంపికైన లబ్దిదారుల పేర్లు తొలగించి వైసిపి పార్టీకి చెందిన వారి పేర్ల మీద దాదాపు 2,3 లబ్దిదారుల పేర్లు రాసుకోవడం,ప్లాట్ల కోసం పార్టీ నాయకులు పైరవీలు నడుపుతున్నారన్నారు. గతంలో జగనన్న కాలనీలో వైసిపి నాయకుడు 4ప్లాట్లు స్వాధీన పరుచుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. ఇప్పుడు కూడా ఆ విధంగా చేయడానికి పన్నాగం పద్దారన్నారు. గతంలో 108మంది లబ్దిదారులకు న్యాయం చేసేందుకు అప్పటి తహశీల్దార్ లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని వీటన్నింటిని ఏమీ పట్టించుకోకుండ వైసిపి నాయకులు ఆడిందే ఆట..పాడిందే పాట..గా వీరికి వత్తాసుగా రెవెన్యూ అధికారులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో రాళ్లు పీకిన వారిపై చర్యలు తీసుకోకుండ గతంలో లబ్దిదారులను ఎంపిక చేయకుండ ప్రస్తుతం ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేయకుండ నాటకాలు అడుతున్నారన్నారు. తహశీల్దార్ నాగరాజు వీరందరిని సముదాయించి ప్రస్తుతం కోర్టు నుండి 6మందికి మాత్రమే స్థలాలు కేటాయించమని రావడం జరిగిందని వారికి కూడా ఇస్తామన్నారు. గతంలో ఉన్న వారి సంగతి మాకు చొప్పుదండి ప్రస్తుతం అర్హుల జాబితా ప్రకారమే పంపిణీ చేస్తున్నామని అనడంతో ఒక్కసారిగా లబ్దిదారులలో అలజడి లేచి తిరుగుబాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిరుపేదల కోసం కొన్న భూమి ఇది ఎలాంటి కార్పొరేషన్ ద్వార కొన్నది కాదని స్పష్టత ఇచ్చారు తహశీల్దార్. గతంలో వైసిపి నాయకులు బిసి కార్పొరేషన్ నిధుల ద్వారా పొందిన స్థలం ఇది అని అనేక రకాలుగా ప్రచారం చేశారని ఎమ్మార్పీఎస్ నాయకుడు రాఘవేంద్ర నిలదీయడం జరిగింది. హద్దులు ఏర్పాటు చేసేందుకు వెళ్లిన రెవెన్యూ సిబ్బందిని గొలుసు పట్టుకుని వెనక్కి రమ్మని లబ్దిదారులు లాగడం జరిగిందని చేసేదేమీ లేక రెవెన్యూ సిబ్బంది వెనుకకు తిరగడం జరిగిందన్నారు.**గ్రామంలో ప్రజల మాట :-** రాష్ట్రంలో సిఎం జగన్ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలతో పాటు ఉండడానికి ఇల్లు,తినడానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తుంటే మండల నాయకులు మచ్చ తేవడానికి కంకణం కట్టుకున్నారు. అలాగే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ఎమ్మెల్యే విశ్వప్రయత్నాలు చేస్తుంటే లోకల్ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నారని గ్రామంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## శాసన సభలో టిడిపి సభ్యులపై వైసీపీ వారిదాడి అమానుషం



**కర్నూలు న్యూసిటి, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని హరించే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన జీఓనం.1ని రద్దుచేయాలని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లెందుకు శాసన సభలో టిడిపి శాసన సభ్యులు ప్రయత్నించగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన శాసన సభ్యులు బాల వీరాంజనేయస్వామిపై వైసీపీకి చెందిన శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్, మంత్రి జోగి రమేష్‌లు దాడి చేయడాన్ని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన టిడిపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజాసమస్యలపై అధికార పక్షాన్ని నిలదీసేహక్కు ప్రతిపక్ష పార్టీలకుందని, ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తిన అంశాలపై సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికార పక్షానికి ఉందన్నారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తు రాష్ట్రంలో సాగిస్తున్న నియతృత్వ రాజకీయ రాక్షస క్రీడను ఎంతో పవిత్రమైన దేవాలయం లాంటి శాసన సభలో కూడ మొదలుపెట్టారనడానికి నిన్న శాసన సభలో జరిగిన సంఘటనే నిదర్శనమన్నారు. సభలో ఇంత జరుగుతుంటే సభ గౌరవాన్ని కాపాడాల్సిన స్పీకర్ తమ్మినేని ముఖ్యమంత్రి జగన్‌ను వారించకుండా వెకిలిచేష్టలతో ప్రవర్తించడం చుస్తే వారే ఈదాడులను ప్రొత్సహించారనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు. దాడికి పాల్పడిన వెల్లంపల్లి శ్రీనివాస్ అసలు వైశ్యుడేనా అనే అనుమానం కలుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వెల్లంపల్లి ఎక్కడ నుంచి పోటీచేసినా కర్నూలు నుంచి అక్కడికి వచ్చి వైశ్యులతో కలిసి నిన్ను ఓడించి గుణపాఠం చెప్పెందుకు సిద్దంగా ఉన్నామన్నారు. మంత్రి జోగిరమేష్ గతంలో చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడికి దిగి తన గుండాయిజాన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, ఎల్లప్ప, డి జేమ్స్, ఎల్ వి ప్రసాద్,కె మహేష్‌గౌడ్, బాబురావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదప్రజలకు ఓ వరం - ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**పత్తికొండ,మార్చి 21,ప్రభాతవార్త :** సిఎం సహాయ నిధి పేదప్రజలకు ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మండల పరిధిలోని చందోలి గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మన్న కుమారుడు కుమ్మరి జస్వంత్ అనే 9ఏళ్ల బాలుడు అనారోగ్యంతో ఉండడంతో కర్నూలు వైద్యుల దగ్గరికి వెళ్లగా హైదరాబాద్‌కు రెఫర్ చేయడంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్లగా అక్కడున్న వైద్యులు క్యాన్సర్ అని నిర్ధారించడం జరిగింది. మెరుగైన చికిత్స కోసం ఆ అబ్బాయి హైదరాబాద్ అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూషన్‌కి రెఫర్ చేయగా వారు శస్త్ర చికిత్స రూ.12లక్షలు అవుతుందని తెలపడంతో వారి దగ్గర స్థోమత లేక సోషల్ మీడియా ద్వారా చేయూతనందించాలని కోరగా విషయం తెలిసిన వెంటనే గ్రామ నాయకులు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు తెలియజేశారు. వెంటనే ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి ఆ చిన్నారి పరిస్థితి తెలియజేయగా స్పందించిన సిఎం జగన్ ఆ చిన్నారి వైద్యానికి వెంటనే రూ.12లక్షలు మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన అనుమతి పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ బాలుడి తండ్రికి అందచేశారు. సహాయం అందుకున్న బాలుడి తండ్రి మాట్లాడుతూ తమకు సహాయం అందించిన సిఎం జగన్,ఎమ్మెల్యే శ్రీదేవమ్మలకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు -మేయర్



**కర్నూలు మున్సిపల్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికి వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బి వై రామయ్య శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ తెలుగువారికి అత్యంత ముఖ్యమైన పండుగ అని ప్రజలు ఆనందంగా ఉత్సాహంగా జరుపుకునే ఈ నూతన సంవత్సరం అందరికి కొత్త ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని, ఉజ్వల భవిష్యత్తును తేవాలని అశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రజలందరు ఈపండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన అకాంక్షించారు.

## పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రతపై ఆగ్రహం

:- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**ఆదోని రూరల్,మార్చి 21,ప్రభాతవార్త :** పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రతగా ఉన్నందున ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. మొదటి తరగతి గదిలోకి వెళ్లి ఉపాధ్యాయుల భోదన తీరును పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడి వారి నైపుణ్యతను గమనించారు. నాడు-నేడు ద్వారా నిర్మిస్తున్న పాఠశాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. అనంతరం పాఠశాలకు నిర్మించిన బాత్‌రూంలను,పాఠశాల పరిసరాల్లో మలవిసర్జన చూసి అసహనానికి గురై అధికారులపై మండిపడ్డారు. మీ ఇంటి పరిసరాలు ఇలాగే ఉంచుకుంటారా..అని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను నిలదీశారు. తదనంతరం గ్రామంలోని సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టిక,మూమెంట్ రిజిస్టర్,పలు రికార్డులను తనిఖీ చేశారు. ఫీవర్ సర్వే,వాలంటీర్ మీటింగ్స్ వాటి యొక్క వివరాల గురించి కూడా ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సాయం కొరకు అహర్నిషలు కృషి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. నిర్లక్ష్యాన్ని వీడి త్వరితగతిన ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు కూడా సచివాలయాలు,పాఠశాలలను క్రమం తప్పకుండ క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ లెవెల్‌లో ఏదైన లోపాలుంటే వాటిని సరిచేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయన్న,ఎంపిడిఓ బంగారమ్మ,ఎంఈఓ ఆంజనేయులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరు రుచులు....ఆరోగ్య రహస్యం...

### - షడ్రుచుల సమ్మేళనం....ఉగాది

**నంద్యాల విద్య, మార్చి 21, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినం నాడు వసంత నవరాత్రులు ప్రారంభమై శ్రీరామనవమితో ముగుస్తాయి. చైత్రశుద్దపాడ్యమి అయితే చాలు కొత్త సంవత్సరం ఉగాది పండుగ వచ్చేస్తుంది. చెట్లు చిగురిస్తాయి. కోకిలలు కూస్తాయి. ప్రకృతి పరవశిస్తుంది, షడ్రుచుల సారం తెలుపుతుంది. పంచాంగశ్రవణం వినిపిస్తుంది. ఈఏడాది శోభకృత నామ సంవత్సరంన ఉగాది పండుగ వచ్చి నీ బ్రతుకు....నీ భవిత... నిత్య కళ్యాణం పచ్చతోరణమై వెలుగుతుందని పంచాంగ శ్రవణం చెబుతుంది. ఉగాది అనగానే గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి. జీవితంలోని ఆనంద, విషాదాలకు చిహ్నంగా పేరుకొనే పచ్చడికి వైద్యపరంగా ఎంతో ప్రాముఖ్య ఉంది. దీనిలోని షడ్రుచులన్ని ఆరోగ్యదాయినులని ఆయుర్వేదం చెబుతుంది. వేప పువ్వు, బెల్లం, చింతపండు, నెయ్యి, మిరియాలు, లవణ రుచులతో కూడిన ఉగాది పచ్చడి సమతుల్య ఆహారానికి ప్రత్యామ్నాయంగా చెప్పుకోవచ్చు. మన నాలుక గ్రహించే ఆరు రుచులను షడ్రుచులు అంటారు. అవి మధురం (తీపి) అమ్లం (పులుపు) లవణం (ఉప్పు) కటు (కారం) తీక్తం (చేదు) కషాయం (వగరు) ఆరోగ్యపరంగా ఒక్కొక్క రుచికి అనారోగ్యాలను హరించే గుణాలున్నాయి. ఉగాది పచ్చడిలో ఆరోగ్యాన్ని కాపాడే ఔషదగుణాలు కలిగి ఉండడం విశేషం. తీపి రక్తాన్ని రక్తాన్ని శుద్ధిచేసి వాతాన్ని తగ్గిస్తుంది. పులుపు గుండెకు మేలు చేసి పంచేంద్రియాలను పరిపుష్టం చేస్తుంది. నాలికను ఉత్తేజితం చేస్తుంది. వాపును ఐక్యం చేస్తుంది. ఉప్పు కఫాన్ని, కంటి ఎరుపు దనాన్ని తగ్గించి వాతాహారిణి నివారించి అకలిని పెంపొందిస్తుంది. విష ఆహారాన్ని తొలగిస్తుంది. చేదు విషానికి విరుగుడుగా పనిచేయడంతో పాటు తల్లపాలలోని దోషాలను తగ్గిస్తుంది. దురదలను, మంటలను పోగొట్టుతుంది. ఆకలిని పెంచుతుంది. వగరు అయిన పచ్చిమామిడి కషాయ రసం కలిగినది గుండెకు మేలు చేస్తుంది. ఆరోగ్యపరంగా ఇన్ని రకాలుగా ప్రయోజనకారి అయిన ఉగాది పచ్చడి మన సాంప్రదాయ మందించిన ప్రకృతి ఔషదంగా చెప్పవచ్చు. నూతన సంవత్సరంతో పాటు నూతనోత్తేజాన్ని, సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

## నూతన బనగానపల్లె ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె,మార్చి21,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో రూ.22కోట్లతో నూతనంగా బనగానపల్లె ఏరియా 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది.త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయడానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.అందులో భాగంగానే మంగళవారం ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులు,వైద్య సిబ్బంది,కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు.కరోనా పరిస్థితిలో కూడా భవన నిర్మాణాన్ని చాలా చక్కగా నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ మహేశ్వరరెడ్డిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం ద్వారా వైద్య,విద్య రంగాలకు పెద్దపీటవేసి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని చెప్పారు.ఇందులో భాగంగానే బనగానపల్లె 50పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి నిర్మాణంతో బనగానపల్లె పట్టణ వాసుల కల నెరవేరబోతుందని త్వరలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ఏరియా ఆసుపత్రి ప్రారంభమైతే 23మంది డాక్టర్లు అందుబాటులో ఉండి వారి సేవలను ప్రజలు ఉపయోగించుకుంటారని ఇప్పటికే 15మంది డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు.ఇప్పటికే ముక్కు,చెవి,గొంతు,చర్మవ్యాధి,ఎముకల డాక్టర్లు అందుబాటులో ఉన్నారని త్వరలోనే మత్తు డాక్టర్ కూడా రావడం జరుగుతుందని త్వరలోనే అన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,వైసీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,అత్తార్ జాహీద్ హుస్సేన్,ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శిరీషా,సీనియర్ వైద్య నిపుణురాలు డాక్టర్ సుజాత,ఎంపిడివో శివరామయ్య,ఆసుపత్రి భవనాల శాఖ డీఈ నరసింహారెడ్డి,పంచాయతీరాజ్ డీఈ నాగ శ్రీనివాసులు,రోడ్లు,భవనాల శాఖ డీఈ సునీల్‌రెడ్డి,బ్రహ్మానందరెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,బన గానపల్లె వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి,గౌండా కంబగిరి,వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

